# ఒకే రాగపు పక్షులు

కొంపెల్ల విశ్వం

ఆ యింట్లో అందరూ నిద్రపోతున్నారు—రాధారాణితప్ప. రాధారాణి కూడ ఇందాకటిదాకా నిద్రపోతూనే వుంది. ఆమెకు మెలకువ వచ్చి అయిదు నిమిషాలయింది. అందమైన కల తాలూకు మత్తు ఆమెనింకా వదలలేదు.

మళ్ళీ కళ్ళు మూసుకుంది. నిద్రపోవడానికి ప్రయత్నించింది. ప్చ్! లాభంలేదు—ఆ కల, సీరియల్ కలకాదు. 'నిజంగా ఎంత మంచికల! ఎంత చక్కని కల? కానీ........కానీ.... అది సాధ్యమా!'

* * *

"నేను నిన్ను ప్రేమిస్తున్నాను—" ఈ మాటలు అతను అన్లేదు. ఆమె అంది.

విస్మయంగా చూశాడతను. అవునన్నట్లు భరోసా ఇచ్చిందామె.

అతని పేరు నందగోపాల్. వయస్సు ఇరవై మూడు.

ఆమె పేరు రాధారాణి. వయస్సు పదహారు.

అతనికేదో చిన్న ఉద్యోగం వుంది. ఆమె అంటే ఇష్టం వుంది. ఆమెకేదో చదువుంది. అతనితో చనువుంది.

"ఏం మాట్లాడవ్? నీకు నేనంటే ఇష్టం లేదా?" అడిగింది రాధారాణి.

"లేదని ఎవరన్నారు?" ఎదురు ప్రశ్న వేశాడు నందగోపాల్.

"ఎవరి సంగతో కాదు. నీ సంగతే నేను అడిగేది"

"నువ్వంటే నాకు చచ్చేంత యిష్టం సరేనా!"

ఆమె బుగ్గలు ఎరుపెక్కబోయి కాసేపు ఆగాయి. "నేను జయప్రదలా వుంటానుట కదా మా ఫ్రెండ్సంతా అంటారు" గడ్డిపరక తెంపి, నోట్లో పెట్టుకుంటూ అడిగిందామె. ఈసారి బుగ్గలు పూర్తిగా ఎర్రబడ్డాయి.

'నిజమే! రాధారాణిలో జయప్రద కనిపించింది కనకనే తను ఆమెతో స్నేహంచేశాడు, అయితే తనకే కాదు, చాలామందికి ఆమె జయప్రదలా నే వుంటుందన్నమాట' సంతోషంతో నోటమాట రాలేదు నందగోపాల్‌కి.

"ఏం వుండనా." రెట్టించి అడిగింది రాధారాణి.

"ఛ! నువ్వు జయప్రదలా వుండడమేమిటి? జయప్రదే నీలా వుంటుంది"

"ఛీపో"

"పోనా. ఎక్కడికి?" అని అతను అడిగలేదు పైగా "పద పోదాం. చీకటి పడుతోంది" అంటూ లేచి నించున్నాడు. రాధారాణి పార్కులో తనకు తెలిసినవారెవరైనా వున్నారేమోనని చూస్తూ, భయంభయంగా అతన్ని అనుసరించింది.

పార్కు బైటకొచ్చాక—

అతనొకవైపు. ఆమొకవైపు.

* * *

"మీ వ్యవహారం యింకా పెరగడానికి ముందు నువ్వసలు నందగోపాల్‌ని ప్రేమిస్తున్నావో లేదో ఆత్మవిమర్శ చేసుకోవడం మంచిది" అంది పురిటికొచ్చిన శారద.

"అక్కా! ఏమి వ్వేం మాట్లాడుతున్నావో కనీసం నీకేనా తెలుసా?" విల్లులాంటి రాధారాణి నోటిలోంచి బాణాల్లాగ దూసుకొచ్చాయి ఆ మాటలు.

"కోప్పడకుండా స్థిమితంగా ఆలోచించుకో రాధా! సినిమా నటులపట్ల అభిమానం పెంచుకోవడం తప్పని నేను అనను. కానీ దానికి ఓ లిమిట్ వుండాలి. నందగోపాల్‌ని కాకుండా, అతనిలోని కృష్ణని నువ్వు ప్రేమిస్తున్నావేమో అని నా అనుమానం" అంది శారద.

"కృష్ణంటే నాకు చచ్చేంత ఇష్టం. నందగోపాల్ కృష్ణలా వుంటాడు. అందులో తప్పేముంది?" అంది రాధారాణి

"నీకిప్పుడిప్పుడే అర్థం కాదులే" అంటూ నిట్టూర్చింది శారద.

* * *

"ఇన్ని రోజుల్నించీ యింత పవిత్రంగా ప్రేమించుకుంటున్నామంటే నిజంగా మనల్ని మనమే అభినందించుకోవాలి" అన్నాడు నందగోపాల్.

"కాదూమరి! ఒకటా రెండా—డెబ్బయి ఐదు రోజులయింది మనం ప్రేమించుకోవడం మొదలుపెట్టి" అంది రాధారాణి.

"బాగా కాలిక్యులేట్ చేసావే?" మెచ్చుకోలుగా అన్నాడు నందగోపాలుడు.

"ఇంకో ఇరవై అయిదు రోజులు పోతే శతదినోత్సవం చేసుకుంటుంది మన ప్రేమ" నవ్వాడు నందగోపాల్.

"వాటీ బాయ్! ఎంత అందంగా నవ్వుతావ్ నువ్వు!"

"నా నవ్వే అందం కానీ నువ్వు...."

"అదిసరేగానీ.... ఎక్కడో కానీ మనంత అన్యోన్యంగా ప్రేమించుకునేవాళ్ళుండరు కదూ!" అడిగింది రాధారాణి.

"ఎంత డీసెంట్ ప్రేమ మనది!"

"ఎంత డిగ్నిఫైడ్ ప్రేమ మనది!"

"మన వయసులోవున్న మరో ఇద్దరెవరైనా సరే, ఈపాటికి చెడిపోయి వుండేవారు."

"తప్పకుండా!"


ఆ హిప్పీగాణ్ణి కుర్చీలోంచి అమాంతం లేపి డిష్కుం, డిష్కుం అని నాలుగు తంతాడని ఎదురుచూసిన రాధారాణికి ఒళ్ళు మండిపోయింది పైగా ఇంటర్‌వెల్‌కు ముందు కృష్ణ పదిమందిని అవలీలగా తన్నేశాడు మరేమిటి నందగోపాల్? వొట్టి చచ్చుమొహం అనుకుంది రాధారాణి

మాల్లో చూసి నేర్చుకున్న బాధే ఎక్కువ.

* * *

'రేపైనా కొంచెం బుగ్గమీద చిటికేయడం-లాంటి పనులు చేయాలి. ఏం చేస్తుందో.... ఆ గాడిదిగుడ్డు! ఏం చేస్తుందేమిటి— నేనంటే చచ్చేంత ఇష్టం... ఏమో! సినిమాల్లో కృష్ణ చిలిపి చేష్టలు చేస్తూవుంటే జయప్రద ఎప్పుడూ విసుక్కుంటూనే వుంటుంది. ఎలా ప్రొసీడ్ కావాలి?' ఎదురుగా ఫొటో పెట్టుకుని ఆలోచిస్తున్నాడు నందగోపాల్. ఆ ఫొటో రాధారాణిది కాదు— జయప్రదది.

'ఎంత సేపూ పవిత్రప్రేమ, ఆరాధన అంటూ కబుర్లు చెప్తాడే కానీ నన్ను అసలు ముట్టుకోడేం? ఇంచక్కా కృష్ణలాగ ఇనీషియేటివ్ తీసుకోడేమిటి? అందంగా, ఉత్సవ విగ్రహంలాగ




"మన అంత ఆదర్శంగా..."
"అందంగా"
"మధురంగా"
"ప్రేమించుకోలేరెవరూ!"
"ఉద్రేకం-"
"ఉద్వేగంలేని"
"ప్రేమ మనది"
"అందుకే అది అమరం"
"ఇందుకే ఇది శాశ్వతం"

—ఇవి వచన కవిత్వం కాదు, రాధారాణి, నందగోపాల్‌ల నోటినుండి వెలువడిన పైత్యం.

విడలేక, విడలేక విడిపోతూ ఇద్దరూ చెరొక ఇంటికి వెళ్ళారు. ఆ వెళ్ళడంలో కూడా నిజంగా వాళ్ళు పడిన బాధ కన్నా తాము సిని

వుంటాడు కానీ చొరవేదీ మనిషికి ? కొంపదీసి 'వింతకథ' సినిమాలోలాగ .... ఛ ! అలా కాకూడదు, అతను చొరవ తీసుకుంటే తను విసుక్కోవాలి, కసురుకోవాలి. అప్పుడే బాగుంటుంది. ఎలాగో ఏమిటో !' మంచం మీద పడుకుని ఆలోచిస్తూనే నిద్రలోకి జారిపోయింది రాధారాణి. జయప్రదలాంటిరాధారాణి.

. ఆ రాత్రి ఆమెకి సినిమాస్కోప్‌లో ఓ ఈస్ట్‌మన్ కలర్ కలొచ్చింది. ఆ కలలో తను, అతను ఏదో పాట పాడుతూ బృందావన్ గార్డెన్స్, కొడైకెనాల్, అరకు వేలీ, కాశ్మీరు– ఇలా చరణానికో ప్రదేశం చొప్పున తిరుగుతున్నారు. ఇదివరకెన్నడూ లేని చొరవ ప్రదర్శిస్తున్నాడతను. తనకు చాలా ఆనందంగా వుంది. ముందుకాదన్నా, వారించినా అతను చేసే చిలిపి పనులకు తను అడ్డు చెప్పడం లేదు.

లాంగ్ షాట్‌లో కాక, దగ్గిరగా క్లోజప్‌లో అతని మొహం చూసిందామె. అతను నందగోపాల్ కాదు, హీరో కృష్ణ.

"ఏమిటే కృష్ణాకృష్ణా అని కలవరిస్తున్నావ్? నందగోపాల్ కాకుండా మీ కృష్ణ కనిపించాడేమిటి కలలో ?" అంటూ నిద్ర లేపిన అక్కయ్యను అలా చూస్తూ వుండిపోయింది రాధారాణి.

• • •

కొత్తగా ఓ సినిమా విడుదలయింది. అందులో హీరో హీరోయిన్స్ కృష్ణ, జయప్రద. ఆ సినిమాకి వెళ్ళారు నందగోపాల్, రాధారాణి. థియేటర్ బాగా రష్‌గా వుంది. సినిమా ఇంకా మొదలవలేదు. ముందుగా టిక్కెట్స్ రిజర్వ్ చేసుకోవడం వల్ల హాల్లోకి వెళ్ళడం పెద్ద ఇబ్బందవలేదు. నందగోపాల్ పక్కనే ఎవరో హిప్పీ కూర్చున్నాడు. హిప్పీ పక్కనే మరో ఇద్దరు హిప్పీలు కూడా వున్నారులా వుంది ఏవో అర్థనగ్నమైన జోకులు వేసుకుంటూ నవ్వుకుంటున్నారు

"ఇప్పుడే వస్తానుండు" అని ఇంటర్‌వెల్‌లో బైటకు వెళ్ళి వచ్చేటపుడు చిక్‌లెట్స్ తీసుకొచ్చాడు నందగోపాల్.

అతను రాగానే, అతనికి దగ్గరగా జరిగి, చెవిలో నెమ్మదిగా చెప్పింది రాధారాణి– "ఆ వెధవ నువ్ బైటకు వెళ్ళాక నన్ను చూసి గుడ్లు మిటకరించి, కన్నుకొట్టాడు."

వాడికేసి ఓ సారి చూసి అన్నాడు నందగోపాల్– "సర్లే. వాణ్ణి పట్టించుకోకు. మనం గుర్తించామని తెలిస్తే వాడు ఇంకా పేట్రేగిపోతాడు. అలాంటి వాళ్ళను చూసి చూడనట్టు వొదిలివేయాలి"

ఆ హిప్పీగాణ్ణి కుర్చీలోంచి అమాంతం లేపి, డిష్కుం, డిష్కుం అని నాలుగు తింతాడని ఎదురుచూసిన రాధారాణికి ఒళ్ళు మండిపోయింది. పైగా ఇంటర్‌వెల్‌కు ముందు కృష్ణ పది మందిని అవలీలగా తన్నేశాడు. మరేమిటి నందగోపాల్ ?

"ఫాల్తీ చచ్చుమొహం !" అనుకుంది రాధారాణి.

సినిమా మొదలై పూర్తయింది. ఆ సినిమాలో కృష్ణ మొత్తం ముప్ఫయిరెండు డ్రెస్సులు మార్చినట్లు రాధారాణి లెక్కప్రకారం తేలింది.

ఆ ముప్ఫయి రెండులోనూ ఓ మూడు డ్రెస్సులు చెప్పి,

"అవి నువ్ కుట్టించుకో. మళ్ళీ వారానికి



థాంక్స్

"పెన్ను ఇచ్చినందుకు నేను థాంక్స్ చెప్పాలిగాని మీరు చెప్తున్నారేమిటి ?" ఆశ్చర్యంగా అడిగాడు ఆనందరావు గోవిందాన్ని.

"తిరిగి ఇచ్చినందుకు నేనే చెప్పాలిగా థాంక్స్" అన్నాడు భజగోవిందం.

—సి. హెచ్. మనోహర్ (పెద్దపల్లి)

ఆ డ్రెస్సులు నీ వొంటిమీదుండాలి" అంది రాధారాణి.

కోపంవచ్చింది నందగోపాల్‌కి. కానీ పైకి మాత్రం–

"సినిమాల్లో చూసినవల్లా కావాలంటే ఎలా ?" అన్నాడు

"ఏం. ఎందుక్కావాలను కోకూడదు !" అడిగింది రాధారాణి సీరియస్‌గా, సిన్సియర్‌గా.

నందగోపాల్ వూరుకోలేదు–

"ఇప్పుడు మనం చూసిన సినిమాలో జయప్రదకు కారుంది. నీకుందా ? ఆమె మంచి డైమండ్ నెక్లెస్ పెట్టుకుంది– మరినువ్ పెట్టుకోలేదేం ?"

అది వెలక్కాయల సీజనుకాదు. అయినా సరే, ఎక్కణ్ణించి వచ్చిందో కానీ ఓ పచ్చి వెలక్కాయ యమ ఫాస్టుగావచ్చి రాధారాణి గొంతులో నిలిచిపోయింది.

"ఇదుగో రాధా ! నువ్వు అర్జెంటుగా ఓ కారు, డైమండ్ నెక్లెస్ కొనుక్కో. అది నువ్వు సొంతం చేసుకున్ననాడు నేను నువ్ చెప్పిన డ్రెస్సులు కుట్టించుకుంటాను" అని కూడా అన్నాడు నందగోపాల్.

రాధారాణికి స్త్రీ సహజమైన ఉక్రోషం వచ్చేసింది. దెబ్బతో గొంతులో పడిన వెలక్కాయ మరోచోటికి పారిపోయింది.

"నక్కకి, నాగలోకానికీ వున్నతేడా వుంది– నీకు కృష్ణకి. ఆ డేషింగ్ నీకీ జన్మకురాదు. నువ్వో పెద్దబీరోవి. హీరో ఎలా కాగలవులే?" అంటూ దులిపేసింది నందగోపాల్‌ని.

"అదే నేనూ చెబ్దామనుకుంటున్నాను. జయప్రద కాలి గోటికి పోలవు నువ్వు. జయప్రద నీలా ఎప్పుడూ సతాయించదు" అనేశాడు దెబ్బనే నందగోపాల్.

అంతే ! జయప్రదలాంటి రాధారాణి, కృష్ణలాంటి నందగోపాల్ మళ్ళీ ఎప్పుడూ కలుసుకోలేదు. కాదు– కనీసం కలుసుకుందామని ప్రయత్నించలేదు. *

